# వేట

దేవికారాణి


**ఊరికి** ఉత్తరాన ఊడల మర్రికింద ఏడూళ్ళ మంది గుమిగూడా రా వేళ. ఎవరి నోట విన్నా అదే మాట. అందరి చేతుల్లో ఏదో ఒక ఆయుధం. అందరిలో ఆవేశపూరితమైన తెగింపు.

ఏమిటా గందరగోళం? ఎందు కా జన సముదాయం? విషయం తెలి ిసన కొత్తవాళ్ళు తమ తమ పనుల్ని అర్థాంతరంగా వదిలి దొరికిన ఆయుధం చేత బట్టుకుని గుంపులో కలి ిసపోతున్నారు. చెప్పేవి వింటూ, వినేవాళ్ళకు వినిపిస్తున్నారు.

వేటగాళ్ళూ, వేటగాళ్ళ మనుకునేవారూ మెరికల్లాంటి సాహసులు ఏడూళ్ళ నుంచి ఎన్నికైన ధీరులు ఓ వంద మంది గుంపుగా ఉత్సాహంతో పడమటి కొండలవైపు కదిలిపోయారు.

మిగిలిన జనం సంభాషణాసాగరంలో తలమునక లవుతున్నారు. ఏకంగా ఏడూళ్ళ మందిని ఏకం చే ిసిన ఆ వింత సంఘటన ఏమిటి? అది రాజకీయపరమూ—కాదు, దేవోత్సవ సందర్భమూ—కాదు, పోనీ మరో ప్రపంచ యుద్ధమూ కాదు. చివర కా ఏడూళ్ళపైన బంగారు వాన కురి ిస కాదు. ఇందులో ఏ ఒక్క ఘటన జరిగినా ప్రజల్లో ఇంత కలి ిసకట్టుతనం ఉండేది కాదు.

అదే ఏదైనా ఉంటే బుర్రలు పగిలి, కీళ్ళు విరిగి, పు స్తెలు తెగి స్మశానాలు భర్తీ అయ్యేవి.



కాని, అసలు సంగతదేం కాదు. అలజడికి మూలకారణం పోతరించిన ఓ చిరుతపులి ఊళ్ళో పడడం. రావడం పోవడమైతే సరిపోయేదే కాని పోతూపోతూ లింగభేదం లేకుండా అందర్నీ ఎదురైనట్లు నేల కరిపించి పోయింది. మనువుల్లో కుల మత భేదాలు గాని జంతువులమైన మాకా పట్టింపులు లేవన్నట్లు ఉన్నవాళ్ళనూ, లేనివాళ్ళనూ చిన్నా పెద్దా అనకుండా సమదృష్టితో అందర్నీ అదరగొట్టి, మూడూళ్ళమందికి పంజా రుచి చూపించిపోయింది.

అందుకు గాను ఏడూళ్ళమంది వెర్రిగా పోగై

ఆలస్యం అరక్షణమైనా తగదనుకుని తిరువతి క్యూలా కూడబలుక్కుని వేటకు బయలుదేరారు.


** ** **

అప్పటికి స్వాతంత్ర్యం వచ్చి కొంత కాలమైంది. అందుకు కృతజ్ఞతగా మహాత్మునికి సమాధి కట్టి మూడు నెలలయింది. రాజా రామ్మోహనరాయ్ పుణ్యాన దేశంలో విధవల సంఖ్య దినదినాభివృద్ధి జెందుతుంది. తెల్లోడి ఎంగిలి భాష ఇంగిలీసుగా మారి ఊరి కొక్కడి నాలుకమీద మొలకలెత్తసాగింది. అది అర్థంగాని ప్రజలు మూగవోయి చేతులెత్తి మూతులు ముడుచుకోసాగారు. దేశం గుండెకాయకు శస్త్రచికిత్సలు మొదలైనా మారుమూల పల్లెలు ప్రగతికి నోచుకోలేక ఈనాటికీ పల్లెలుగానే చెలామణీ అయ్యే దురదృష్ట సమయంలో—

దొరలు పులుల్ని వేటాడితే, పులులు మనుషులను వేటాడే కాల మది; గొప్పోళ్ళు గొప్పలకు క్రూరమృగాల్ని, సాధుమృగాల్ని వెనకేసుకు తిరిగితే, బక్కోళ్ళు బక్కచిక్కిన పశువుల్ని, పందుల్ని ముందేసుకు తిరిగే కాల మది.

సరిగ్గా అలాంటి పెత్తందారీ కాలంలో, నిశ్శబ్ద వాతావరణంలో ఓ వెన్నెలనాటి వేకువజామున ఒక పందిగున్న ప్రాణ భయంతో కీచుమంది. మీట నొక్కితే లైట్లు వెలిగినట్లు దాంతో పాటు మిగతా గున్నలూ గురగురలాడాయి. ఎవడా పగతుడన్నట్లు తల్లి పంది చెవులు రిక్కించి, రోమాలు నిక్కించి నిటారుగా నిలిచి పొడుగ్గా సాగి కాచుకొమ్మని ఘుర్ఘురించింది. ఈ భాగవతమంతా నడిచేలోగా మందలోంచి ఓ పిల్ల మాయమైంది. మాయం కావడాని కదేం వరాహావతారం కాదు గాని చిరుతకు ఎర అయింది.

అప్పుడే మెలకువ వచ్చిన బిచ్చన్న కర్ర చేతబట్టుకుని కాలయముడిలా ఇంట్లోంచి బయటి కొచ్చాడు. మందలోని అలజడి గమనించి చెవులు రిక్కించాడు. దూరంగా పొదల్లోంచి గున్న అరుపు క్షణక్షణానికీ క్షీణిస్తూ దూరమైపోయింది.



'ఎవడో దొంగనాకొడుకు ఈ ఏళవుడు ఏటేసుకుపోయా' డనుకున్నాడు. మందలో కెళ్ళి వంగబడి లెక్కబెట్టాడు. తన మొత్తానికంటే ఒకటి తక్కువనిపించింది. అతని కా లెక్కపైనే తిక్కరేగి పొరపాటైన బాంక్ మనిషిలా మరోమారు లెక్కించాడు. నిజంగానే ఒకటి లేదు. అతనికి అరికాలు మంట నెత్తికెక్కింది. నెత్తికెక్కి ఆ దొంగనాయాల్ని మక్కెలిరగదన్నా లనుకున్నాడు. ఇరగదన్ని పందుల పక్కలో పడుకోబెట్టాలనుకున్నాడు. అనుకోని దొడ్డి వాకిలి మూసి బయటికొచ్చాడు. వెంటనే ఆ మసక వెలుతురులో తూర్పు దెసలో ఉన్న పొదలకేసి నడిచాడు. కొంతదూరం నడిచి నిటారుగా నిలబడిపోయాడు. వెన్నెముకలో చలి, పిక్కల్లో కంపనం, నాలుక తడి ఆరిపోయింది. కళ్ళు బైర్లుగమ్మి, తిరిగి ధైర్యం కూడదీసుకుని కర్ర ఝళిపించి అడుగు కదిల్చాడు. తెల్లారి మసక చీకట్లో పొదలచాటున పందిగున్నను పరమాన్నంలా భక్షించిన చిరుతపులి నాలుకతో మూతి నాక్కుంటూ బిచ్చన్నకేసి దట్టించి చూసింది. ఆ చూపు చూపులా లేదు. అగ్నికణికలు భగభగలాడినట్లున్నాయి. మాంత్రికుని మంత్రశక్తిలా ఆ చూపు గుండెని కదిలించి చిరుచెమట తెప్పించింది. కానీ, అది పైకి దూకలేదు. గుర్రుమంటూ శబ్దం చేసి అది వెంటనే పొదల్లోకి దూకి కనబడకుండాపోయింది. యమకింకరుడిలా బిచ్చన్న దాన్ని వెంబడించాడు. అపాటికే అది అందనంత దూరం వెళ్ళిపోయింది.

** ** **

కుంపట్లో మూతులు కాల్చి పీల్చి పీల్చి పీకలు మిగిల్చిన చుట్టల రాశి ఓ మూల గంట గంటకూ పెరగసాగింది. గొంగళ్ళు కప్పుకున్న పదుగురు నడీడు పెద్దమనుషులు ఆ రాత్రి బిచ్చన్న మిద్దెలో సమావేశమయ్యారు. పదహారేళ్ళ కుర్రా డెత్తుకొచ్చిన కల్లుకుండ పావలా భాగం మిగిలిపోయిందో మూల. గొడ్డళ్ళు, నాటు తుపాకులు, బరిసెలు, మచ్చుకత్తులు, పిడికర్రలు, ఇనుపకర్రులు, రోకళ్ళతో సహా అందరూ సిద్ధంగా కూర్చుని కునికిపాట్లు పడసాగారు. గతకాలపు ముచ్చట్లు మాని, అనుకున్న సంకేతం రాగానే అష్టదిగ్బంధనం చేయటానికి, చలిని దూరం చేసుకోవడానికి కుంపట్లో పిడకల్ని వేస్తూ పొగ రేపసాగారు.

సరిగ్గా అదే సమయంలో అర్ధరాత్రి దాటిన మూడు గంటలకు అడుగులో అడుగేసుకుంటూ

అన్ని దిక్కులా పరికించి దొడ్డితలుపు పక్కనున్న కంతలోంచి తలను ముందుకు చాపి కుడికాలు ముందుకేసిం దో మృగం. అదే! అలవాటు ప్రకారం పందుల్ని మాయం చేసే చిరుత.

ముందుకేసిన అడుగు మార్చబోయేంతలో మెడకేదో బిగిసింది. దానికి మరో అడుగు వేయ వీలుకాలేదు. శకునం బాగులేదనుకుని సవ్వడి లేకుండా తిరిగి వెనక్కి జరిగింది. ఇప్పుడు తలతో బాటు దేహమంతా బయటికొచ్చినా మెడకున్న ఉరి తొలగక పోగా మరింత బిగ్గరగా బిగునుకుపోయింది. పీడ మూ డిందని బలంగా వెనక్కి జరిగింది. అనుకొన్న దొకటి అయింది ఒకటన్నట్లు ఊపిరి కూడా అందక జిత్తులు మాని బలంగా తెంపుకో ప్రయత్నించింది. ఆ తాకిడికి తడక గలగలలాడింది. ఆ సవ్వడికి పిడుగు పడ్డట్లు బెదిరిన గుంపు కారకీరమంటూ అలజడి చేస్తూ ఇంట్లో వాళ్ళకు మెలకువ తెప్పించింది.

కునికిపాట్లు పడుతున్న బిచ్చన్న వీపున తన్నినట్లు ఎగిరిపడి లేచాడు. లేచి సహచరుల తొడలు చరుస్తూ "వచ్చింది వచ్చింది. లేవండి లేవం"డంటూ లోగుత్తికతో మాగన్నుపట్టిన వారిని "ఒరేయ్...ఒరే చిన్నోడ, పెద్దోడ" అంటూ లేపగానే, తమ తమ ఆయుధాల్ని చేత బట్టుకుని కలిసికట్టుగా బయటికొచ్చా రంతా. దొడ్లో వెన్నెలకు పందుల గుంపు కబడ్డీ ఆడినట్లు గిరగిరా తిరుగుతూ కరకరలాడటం కనిపించింది.

ఆ వెలుగులోనే ఉరి ఒడ్డిన కంతలోంచి అగ్నికణికలు రెండు ఆరుతూ వెలుగుతూ మెరమెరలాడుతున్నాయి. అసలు అదేనా కాదా అనుకుని "హుష్" అన్నాడు బిచ్చన్న. అందుకు బదులుగా చిరుత "గు...ర్...ర్..." మంది. అప్పటిదాకా తప్పించుకునే ప్రయత్నం చేసి ఫలితం కానరాక అలసి సేదతీరిన జంతువు వీళ్ళ రాకతో మళ్ళీ తేరుకుని ముందుకు దూకింది. దూకడమైతే దూకింది కాని అడుగైనా ముందుకు రాలేకపోయింది. "పడింది పడిం"దన్నా రందరూ దాన్నే చూస్తూ. వరాహబృందం ఓ మూలను ఆక్రమించుకుని సర్దుబాటు చేసుకున్నాయి.

అప్పు డో పోతరి బంధనంలో ఉన్న చిరుతపైన బలప్రదర్శన చేయబోయాడు. దుడ్డుకర్రను పైకెత్తి తలపై మోదాలని అడుగు ముందుకేశాడు. ప్రమాదాన్నూహించిన మృగం రౌద్రంతో గుర్రుమంది. కళ్ళు చింతనిప్పుల్లా ఎర్రబడ్డాయి. ఎత్తిన కర్రను మెత్తగా దించి నిటారుగా నిలబడిపోయా డా వ్యక్తి.

"ఆగరా నీవు...జరుగు..." అంటూ మరో వ్యక్తి బరి సెతో పొడిచాడు. గొంతులో మొన దిగబోయే సమయంలో తన మెడను విదిలించింది. గురి తప్పిన ఆయుధం మెడపైనుంచి పక్కకు పోయింది. అంతలోనే మానవ దౌర్జన్యాన్ని సహించలేక అతనిపైకి దూకిం దా చిరుత. కాని, ఒక్కడుగు కూడా కదలలేకపోయింది. అదే అదనుగా శూలం కర్రతో మరొకడు దాని మెడను అదిమిపట్టాడు.

"ఒరేయ్ ఆగరో..." అంటూ ఇంకొకడు నాటు తుపాకిని కటకటలాడించాడు.

"ఉండెహే...నీ దయ్యేసరికి తెల్లారిపోతుంది..." అంటూ దాని మెడపైన ఇంకొకడు గొడ్డలితో నరికాడు.

ప్రమాదం కదలికల్ని గమనించిన చిరుత తలను గర్రుమంటూ పక్కకు తొలగించడం, దాని మెడకున్న ఉచ్చు ఫటుక్కున తెగడం ఒకే క్షణంలో జరిగిపోయాయి. విముక్తి పొందిన వెంటనే అది బాణంలా దూకి ఎదుట ఉన్న ఇద్దరి కాళ్ళ నరాలు తెగిపోయేలా వాయించి, తడికమీదుగా లంఘించి కాలిబాటగుండా గుడి సెల్లోకి దూరి మాయమవడం మహామయలా జరిగింది.

కింద పడ్డవాళ్ళు పడగా మిగిలినవాళ్ళు చిరుత వెంట పడ్డారు. అది నేరుగా సాగి తూర్పు వీధిలో ఉన్న ఓ ముసలమ్మ ఇంట్లోకి దూరి, చలికి పొయ్యిముందు కూర్చున్న ఆమె వెనక కూర్చుండిపోయింది.

మదం వాసనతో తలతిరిగి మసక వెలుతురులో వెనక్కి చూసిన ముసలమ్మ 'దివిటీల కళ్ళజోడు' చూసి చీర తడిపేసుకుని గజగజలాడుతూ లబలబలాడసాగింది.

అరుస్తూ పరుగులతో వచ్చిన గుంపు ఇంటిముందు మొరిగే కుక్కల్ని చూసి తమ దృష్టిని ఆ దెసకు తిప్పి చూడగానే ఇంట్లోంచి చిరుత గుర్రుమంటూ బొక్కెనలా నోరెళ్ళబెట్టింది.

ముసలమ్మ అవస్థ చూసిన జనం కంగారుపడిపోతూ "మెల్లగా ముందుకు జరుగు. తిరిగి చూడమాకు...వచ్చేయ్...అలాగే రా...రా..." అంటూ ఆమెను బయటికి లాక్కుని తటాల్న తడికెల తలుపును మూసి "ఇంకెక్కడి కెళతావే నీ...?" అంటూ తలుపు నారపోచతో బిగించేశారు. క్షణాలమీద ఈ వార్త ఊరంతా పాకి నిద్రకళ్ళతోనే కుక్క అరుపులు ఆసరాగా ముసలమ్మ ఇంటిముందు గుమిగూడసాగారు జనం.

తడిక సందులోంచి పెరిగిపోతున్న జనాభాను చూసిన మృగం గుడి సె కుడిపక్క తడికకున్న గవాక్షంలో పంజా వేసి ఊడబెరికింది. ముసలమ్మలాగే ముసలిదైపోయిన తడిక పొగాకు చూరులా నేలరాలి తల పట్టేంత గండి పడింది.

ఉన్న జనమంతా ముందు పక్కచేరి ముసలమ్మను చుట్టుముట్టే సమయంలో ఫెళఫెళ శబ్దంతో పాటు చిరుత బయటికి దూకి చింతతోపుల దెసకు పరుగెత్తి ఎవ్వరికీ కనుపించకుండా పోయింది. "ఒరేయ్ ఒరేయ్! పాయెరా దీనబ్బ! ఉరకండి ఉరకండి...ఎంత హుషారైందిరా?" అంటూ కొందరు యువకులు అది పోయిన దిశకే పరుగందుకున్నారు.

ఈ తతంగమంతా జరిగేసరికి తెల్లారి అయిదో ఝాము దగ్గర పడింది. అదే సమయంలో ఊరి చివర ఉన్న ఫకీరు బుడేన్ పెళ్ళాం తమ గుడి సె



## నే కన్న కల

కలలు అనుభవంలోకి రాని వ్యక్తులు ఉండరేమో!

కొంత మంది పగటి కలలు కూడా కంటారులెండి! కొన్ని కలలు విచిత్రంగా, ఆశ్చర్యకరంగా ఉంటాయి. నలుగురితో చెప్పుకుని సరదాగా నవ్వుకునే కలలు కొన్ని అయితే, మనసుని కుదిపి గుండెను దొలిచే కలలు కొన్ని ఉంటాయి. ఆ కలను ఎప్పుడు తలచుకున్నా ఏదో భయం మనసులో మెదలుతూనే ఉంటుంది. అలాంటి భయంకరమైన కల ఒకటి ఇటీవల నా అనుభవంలోకి వచ్చింది. ఆ అనుభవం మీరూ పంచుకోండి.

సముద్ర తీరంలో ఒంటరిగా విహరిస్తున్నానట. చల్లని ఆ వాతావరణంలో మనసు ఎంతో ప్రశాంతంగా ఉండగా సముద్ర కెరటాల ఆగమనిర్గమనాలను తిలకిస్తూ ఉన్నాను. ఇంతలో నా ఏకాంతాన్ని భగ్నం చేస్తూ ఎవరో వ్యక్తి నా దగ్గరకు వచ్చాడు.

"ఈ రోజు సముద్రం ఎంతో కల్లోలంగా ఉంది కదూ!" అన్నాడు.

ఆ స్వరం మానవ స్వరంలా లేదు. ఎంతో భీకరంగా, ఒళ్ళు జలదరింప చేసేలా ఉంది. అతని ముఖంలోకి చూసిన నేను మరింత అదిరి పడ్డాను. విచిత్రంగా, వికృతంగా ఉంది అతని ముఖం. ఆ ముఖం చూసిన నాకు అక్కడ నుంచి పారిపోవాలనిపించింది.

"వీడు మనిషి కాడు. ఎవడో రాక్షసుడు. నాకు ఇక్కడ రక్షణలేదు" అని మనసులో అనిపిస్తుండగా త్వరత్వరగా అక్కడి నుంచి బయలుదేరాలని ప్రయత్నించాను.

"వెళ్ళి పోతున్నారేం? కాసేపు ఉండండి. ఇప్పుడు సముద్రం అలలతో పాటు కొట్టుకువచ్చే వాటిని చూడరా?" అన్నాడు ఆ వ్యక్తి.

ఆ కంఠంలోని శక్తి ఏమిటోకాని, నే నక్కడ నుంచి కదలలేక పోయాను. ఆతని కంఠంలోని ఆజ్ఞ నన్ను చలనరహితుణ్ణి చేయగా, పిచ్చిగా సముద్రం వైపు చూడసాగాను.

ఒక పెద్ద అల హోరున శబ్దం చేస్తూ ఒడ్డుకు వచ్చింది. అప్పుడు కనిపించిన దృశ్యం చూసి నా గుండెలు అదిరిపోయాయి. శవాలు! గుట్టలు గుట్టలుగా శవాలు కొట్టుకొచ్చాయి. కాళ్ళులేని, శవాలు, కళ్ళులేనివి తల నుంచి మొండెం వేరైనవి- ఇలా రకరకాల శవాలు కొట్టుకు రావడంచూసి భయంకరంగా గొంతు చించుకుని అరవటం ప్రారంభించాను. ఆ అరుపులకు ఇంట్లో వాళ్ళకు మెలకువవచ్చి నన్ను నిద్రలేపారు. ఈ కలను తలచుకున్నప్పుడల్లా నా ధైర్యం సన్నగిల్లి గుండెల్లో వణుకు ప్రారంభమవుతుంది.

ఇ.టి.రామారావు

వాకిట్లో కూచుని ఉంది. ఆ వైపుకు వస్తూ పర్వతంలా ఎగిరి ఆమె జబ్బలమీద చరిచి బోర్లా పడగొట్టి గాండ్రించుకుంటూ ముందుకు దూసుకుపోయి, చివరున్న పాడు బావిని దాటి తుమ్మచెట్లలో కలిసిపోయిందా చిరుత.

రవిక చిరిగి, జబ్బలు తడుముకొని చిక్కని రక్తాన్ని గమనించి శ్రద్ధగా పరికించి పెద్దగా అరుస్తూ ఇంట్లోకి దౌడుతీసిందా పడతి.

ఆలోగా వెనకే దూసుకొచ్చింది బిచ్చన్న గుంపు. ఆమె కేకలు విని, ఆమె దీన స్థితికి పెద్దలు జాలిపడగా, కొందరు లోలోన నవ్వుకోగా, మరి కొందరు పైపైకే నవ్వుకున్నారు.

'ఎంత పని జేసిందిరా నాయాల్ది...' అనుకుని కనుచూపు దూరంలో ఎక్కడా జంతువు కానరాక బయలు ప్రదేశాన్ని దాటి నల్లతుమ్మల్లోకి పోలేక వెంబడించిన యువకులంతా వెనుతిరిగి వచ్చారు.

దీని అంతేదో పగలే కనుక్కోవాలని ఏకగ్రీవంగా నిశ్చయించుకున్నారు.

** ** **

"ఒరేయ్, నంగన్నా! తెల్లారొచ్చింది. మీ అయ్య తొలికోడి కూయంగానే వెళ్ళినోడు ఇంతకూ రాలేదు—ఏం జేస్తున్నాడో సామి తొందర గెళ్ళి పిల్చుకు రారా తండ్రీ!"

చుట్టా లొచ్చారని, బావి దగ్గర పాదుల్లోంచి చిక్కుడుకాయ లేరుకు రమ్మని మలికోడి కూయంగానే మొగుణ్ణి నిద్ర లేపి పంపిన దాయమ్మ, ఎంతకూ మనిషి రాకపోయేసరికి ఆలస్యాన్ని భరించలేక కొడుకును పురమాయించింది.

మునుగు వదిలి పోలేని నంగడు తల్లి పాతికమార్లు గీపెట్టేసరికి కునుగుతూ, నసుగుతూ దుప్పటి నంటిపెట్టుకునే బావిగట్టు కెళ్ళాడు.

తండ్రి కానరాక గట్టుచుట్టూ తిరుగుతూ "అయ్యా...అయ్యా..." అన్నాడు. కేకలే సినా బదులు రాకపోయేసరికి తనే చిక్కుడు పందిరి దగ్గరి కెళ్ళాడు. ఎదుట కనబడ్డ దృశ్యం చూసి ఎగిరిపడ్డాడు. ఎదబాదుకుంటూ మునుగును గట్టుపైకి విసిరేస్తూ ఇంటి ముఖంగా రివ్వున పారిపోయాడు.

శకునం బాగులేక ఎన్నో ఎదురుదెబ్బలు తింటూ ఆకలితో, నిద్రలేమితో రెచ్చిపోయిన చిరుత పొరుగూరు నుంచి తప్పించుకొచ్చి పరుగెత్తే ఓపిక లేక బావి గట్టునున్న చిక్కుడు పందిరికింద చల్లగా శయనించిన కొంత సేపటికే నరవానన తగిలి తెరిచిన కళ్ళను మరింత తెరిచి చిక్కుడు కాయల్ని వెతుకుతున్న ఒంటరి మనిషిని చూసి 'మీ బాధ నా కింకా తప్పలేదా' అనుకుని కసితో లంఘించి, ఒళ్ళంతా రక్కి రక్తసిక్తం చేసి, కొన ఊపిరితో వదిలి పారిపోగా తుంచిన కాయల్ని చెల్లాచెదురుగా వేసి అక్కడే రక్తపు ముద్దలా పడిపోయాడా వ్యక్తి.

అప్పుడే కొడుకు రావడం లబలబలాడుతూ పరుగెత్తుకెళ్ళి ఊళ్ళో వాళ్ళనూ, బండినీ తెచ్చి తండ్రిని ఆసుపత్రికి తీసుకెళ్ళడం, మూడు గంటలాగి ఆయన చరిత్ర ముగియడం—అన్నీ జరిగాయి.

ఇన్ని దురాగతాలు చేసి ఇసుమంతైనా దెబ్బతినక తూరుపు కొండల్లోని జంట గుహల్లోకి దూరి హాయిగా కళ్ళు మూసుకుందా చిరుత.

## 2

ఏడూళ్ళ వేటగాళ్ళు ఏకమై తూరుపు గుహలను చేరుకుని అడుగుజాడల్ని గమనించి అందులోనే జంతువు ఉందని నిర్ణయించుకుని సవ్వడి లేకుండా, చాకిరేవుల్లో తోయించిన రేగుదుబ్బల్ని తెచ్చి రెండు గుహల ముఖద్వారాలకూ దట్టంగా బిడాయించి నిప్పంటించి దూరంగా వెళ్ళి ఆయుధాల్ని సిద్ధం చేసుకుని నిలబడ్డారు.

నాలుకలు చాస్తున్న ఎర్రని మంటల వెలుగులతో అందరి ముఖాలూ రక్తవర్ణంతో ఎర్రబడి ఆయుధాలమీద ప్రతిబింబిస్తున్నాయి. మంటల వెలుగులకు, తళతళలాడే ఆయుధాలకు ఎర కావలసిన క్రూరమృగం నిశ్చింతగా లోపలే ఉండిపోయింది.

మరి కొంత సేపటికి మంటలారి పొగ చూరడం మొదలైంది. ముఖద్వారంలో దట్టమైన పొగ మేఘమండలా స్పందుకుంటూ గాలిలో కలిసిపోసాగింది. అప్పుడే ఒక గాలితెమ్మెర జెమ్మున వీచి మంటలు తిరిగి చెలరేగిపోతూ, ఆకలిగొన్న సింహంలా గుహాముఖాన ఉన్న చిన్న అణువునైనా విడవక లోపలి భాగంలోకి కూడా చిటపటలాడుతూ దూసుకుపోయాయి.

మంటలకు ఏభై గజాల దూరంలో నిదురించిన చిరుత పొగవానన ఊపిరాడనీయకపోవడంతో కళ్ళు తెరిచి, కారుమేఘంలా నల్లని పొగ, వెనకే ఎర్రని మంటలు తన దిక్కే రావడం గమనించి నిటారుగా నిలిచి తోక జాడించి ఉక్కిరిబిక్కిరై గత్యంతరం లేక సంధించి విడిచిన ఇనుపశరంలా మంటల్లోకి దూకి మండే పుల్లల్ని, ఆరిన బూడిదను చెల్లాచెదురు చేస్తూ పొర్లిపడి లేచి కనిపించిన దిక్కు దూసుకుపోయింది. మంట సెగలకు కళ్ళు మసకలు కమ్మినా లెక్కచేయక రౌద్రంతో గుర్రుమంటూ పారిపోయి ప్రాణరక్షణ చేసుకుంది.

క్షణాల్లో జరిగిన ఈ హఠాత్సంఘటనకు తేరుకుని పెద్దగా అరుస్తూ వేటగాళ్ళు ఆయుధాలు ప్రయోగించకముందే కనుమరుగై పెద్దవాగు ఒడ్డుచేరి తుమికిపొదల్లో మాయమైపోయింది. "ఇంతమంది మీసాల వీరులుంటే ఒక్క చిరుతను నేలగరిపించకపోయామే...ఇదేం పెద్దపులా దీనమ్మ! ఈ దెబ్బతో దాని కథ ముగియాల. పదండి వెళదాం..." అనుకుంటూ పరాజయం చెందిన కసితో అందరూ సైనికుల్లా పెద్దవాగువైపు సాగిపోయారు.

అడుగుజాడల్ని పోల్చుకుంటూ అందరూ వర్తులాకారంగా ఉన్న ఒక లోయచుట్టూ చేరిపోయారు. అర ఎకరం భూమిచుట్టూ వాగు మనిషి లోతున కమ్ముకుని తూరుపు దిక్కున మాత్రం బండిపోయేంత భూభాగం ఉండి లంకలా కనిపిస్తూ తుమికిపొదలతో నిండి ఉంది. గాలివాటున ఉన్నవారికి చిరుత మదం వానన గుప్పున సోకింది. 'అన్నా ఇది ఇందులోనే ఉన్న'దని నిర్ధరించుకుని వాగు ఒడ్డున చక్రవ్యూహం పన్నారు యువకులంతా...

ముఖద్వారం దగ్గర అతి బలిష్ఠులైన నలుగురు జెట్టీలు నిగనిగలాడే గండ్రగొడ్డళ్ళతో దాని తలను మొండెంనుంచి వేరుచేయటానికి సంసిద్ధులై నిలబడ్డారు.

కోడెల్లాంటి ఆ నలుగురు యువకుల్లో అతి బలశాలియైన బోయ బాలన్న తన ఎడమచేతికి పెద్ద గొంగడి చుట్టుకున్నాడు. ఏనుగు తొండానికి వెంట్రుకలతాడు చుట్టినట్లుందా చేయి. చేతిని ముందుకు చాపి దారి కెదురుగా నిలబడ్డా డతను యమమహిషంలా.

వెనక జనం కేకలతో రాళ్ళతో పొదల్ని అల్లకల్లోలం చేస్తూ తుఫాను సృష్టించారు. మళ్ళీ సృష్టి కేదో కీడు మూడిందనుకుని ఆదమరచిన చిరుత నిద్రాభంగమైన వృద్ధ ముచికుందునిలా కళ్ళు చిట్లించి అవి భగ్గున మండగా గుర్రుమని మెల్లగా ముందుకు కదిలి, చుట్టూ తిరిగి దారి కానక మార్గం దగ్గరకొచ్చింది. కళ్ళ మంటలు తగ్గి రెప్పలు టపటపలాడిస్తూ ఎదుట నిలిచిన పర్వతాకారుణ్ణి చూసింది. మంటల దెబ్బకు అది పూర్తిగా కమిలి నల్లచిరుతగా మారి ఇప్పుడు మరింత భయంకరాకారం దాల్చింది. మృత్యువు

